నగదు రహిత చెల్లింపును సద్వినియోగం చేసుకోవాలి

- టీఎస్ఎన్‌పీడీసీఎల్ డీఈ ఆపరేషన్స్ ఆనందం
- వినియోగదారులకు అవగాహన సదస్సు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డీఈ ఆపరేషన్స్ ఆనందం, విద్యుత్‌శాఖ ఉద్యోగులు

రాయపర్తి, అక్టోబర్ 18 : మండలంలోని అన్ని గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు టీఎస్ఎన్‌పీడీసీఎల్ – ఆపరేషన్ సర్కిల్ వరంగల్ నేతృత్వంలో నూతనంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్, నగదు రహిత బిల్లుల చెల్లింపు విధానాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డీఈ ఆపరేషన్స్ ఏ ఆనందం కోరారు. బుధవారం మండలంలోని మైలారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ లేతాకుల సుమతీయాదవ రెడ్డి అధ్యక్షతన గ్రామస్తులకు మైలారం ఏఈ కే నిఖిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఆపరేషన్స్, టెక్నికల్ ఏడీఈలు బీ ఇంద్రరేవతి, ఎం వంధనలతో కలిసి ఆనందం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలు, ప్రచార పత్రాలను విద్యుత్‌శాఖ ఉద్యోగులు, గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం డీఈ ఆనందం మాట్లాడుతూ నగదు రహిత బిల్లుల చెల్లింపులు, ఆన్‌లైన్‌ల చెల్లింపుల ద్వారా విద్యుత్ వినియోగదారులందరికీ కాలం, శ్రమ ఆదా అవుతాయన్నారు. నగదు రహిత చెల్లింపుల ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ షేక్ ముజాఫర్, సిబ్బంది దయాకర్, సందీప్‌కుమార్, పురుషోత్తం, రాజు, అఖిల్, వెంకన్న, కారోబార్ గూడెల్లి ఉప్పలయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించాలి..

పర్వతగిరి : విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లింపులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విద్యుత్ శాఖ ఏడీఈ చంద్రమౌళి తెలిపారు. మండలంలోని అన్నారం, పర్వతగిరి గ్రామాల్లో విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్ పేమెంట్ చేయాలని కోరుతూ వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈ హరీశ్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎంపీపీ మధుమతి

కూష్మాండదుర్గ అలంకరణలో భ్రమరాంబికాదేవి

ఐనవోలు, అక్టోబర్ 18 : ఐనవోలు మల్లికార్జునస్వామి దేవాలయంలోని ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబికాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం భ్రమరాంబికాదేవి కూష్మాండదుర్గ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను ఎంపీపీ మార్నేని మధుమతి బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అడ్డగూడి సతీశ్, మాజీ సర్పంచ్ మునిగాల సరిత, దుర్గామాత స్వాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణం..

ఐనవోలు మల్లికార్జునస్వామి కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాస సంక్రమణను పురస్కరించుకొని గొల్లకేతమ్మ, బలిజమేడలమ్మ సమేత మల్లికార్జునస్వామి కల్యాణం ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణ నడుమ ఘనంగా జరిగింది. రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. ఒగ్గు పూజారులు పెద్ద పట్నం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో నాగేశ్వర్‌రావు, వేదపండితులు గట్టు పురుషోత్తంశర్మ, విక్రాంత్ జ్యోషి, అర్చకులు మధు, భానుప్రసాద్, దేవేందర్ పాల్గొన్నారు.

రూ.15వేల విలువైన మద్యం పట్టివేత

నడికూడ, అక్టోబర్ 18 : మండలంలోని కొకొండ గ్రామంలో అక్రమంగా నిలువ చేసిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. కొకొండ గ్రామానికి చెందిన గట్టు శ్రీనివాస్‌గౌడ్ ఎలాంటి అనుమతులు లేకుండా ఐఎంఎఫ్ లిక్కర్ అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు అధికారులు అతని ఇంటి వద్ద తనిఖీ చేయగా రెండు అట్టెపెట్టెలలో బీర్లు, మద్యం సీసాలు లభించినట్లు ఎస్సై తెలిపారు. వీటి విలువ రూ.15,420లు ఉంటుందన్నారు. డీఈఈ మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్ అధికారి ఎస్ ఉప్పయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ చక్రపాణి, రాజసమ్మయ్య, వీడియోగ్రాఫర్ రాజు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లికి కొత్త ఓటర్ స్లిప్పు అందజేత

పర్వతగిరి, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్వగృహంలో బుధవారం స్థానిక బూత్ లెవల్ అధికారి మేడిశెట్టి కరుణాకర్ కొత్త ఎపిక్ నంబర్‌తో ఉన్న ఓటర్ స్లిప్పును అందించారు. గతంలో 14 నంబర్లు ఉన్న ఏపిక్ నంబరు ప్రస్తుతం ఎన్నికల నియమావళి అనుసరించి పది నంబర్లుగా మార్చిన సందర్భంగా కొత్త ఓటర్ స్లిప్పును అందించినట్లు కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కొత్త ఓటర్ స్లిప్పును తీసుకున్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్‌కు పెద్దపెండ్యాల విద్యార్థి

ధర్మసాగర్, అక్టోబర్ 18: మండలంలోని పెద్దపెండ్యాల జడ్పీ పాఠశాల విద్యార్థి ఆకారపు సుమంత్ రాజ్ జిల్లా స్థాయి వాలీబాల్ అండర్–17 విభాగం పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం బత్తిని రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19 నుంచి 21 వరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని రాజాపూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పీఈటీ సుధాకర్ పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ఆకారపు అన్నమ్మ, ఎంపీటీసీ ఆకారపు నాగయ్య, మాజీ సర్పంచ్ తోట స్రవంతి, ఉపసర్పంచ్ శివాకర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మామిడాల కిశోర్ అభినందించారు.

'కడియం గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి'

ఐనవోలు, అక్టోంబర్ 18 : స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు లాడే రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సమావేశానికి క్లస్టర్ ఇన్‌చార్జి కరుణాకర్ హాజరయ్యారు. బూత్ కమిటీ కన్వీనర్లుగా గోకె శ్రీనివాస్, పిండి విఠల్, మారపెల్లి సురేశ్, లాడె రామారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలన్నారు. కడియం శ్రీహరిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ గోకె రేణుక, ఎంపీటీసీ పిండి మాధవి, ఉపసర్పంచ్ మాదాసి జ్యోతి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'బైండోవర్ ఉల్లంఘిస్తే జైలుకే'

గీసుగొండ, అక్టోబర్ 18 : వివిధ కేసుల్లో బైండోవర్ అయిన వ్యక్తులు ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలకు పాల్పడినా అరెస్టు చేసి జైలుకు పంపుతామని సీఐ రామకృష్ణ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బైండోవర్ అయిన వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇప్పటికే రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ చేసి ఎన్నికల నిబంధనలు వివరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

హసన్‌పర్తి, అక్టోబర్ 18 : గ్రేటర్ ఒకటో డివిజన్ పరిధిలోని పలివేల్పులకు చెందిన మంద వీరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ సూచనల మేరకు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, సరుకులు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోతరబోయిన లోకేశ్, నాగరాజు, శంకర్, విజేందర్ రంజిత్, రాజకొమురయ్య, భానుప్రకాశ్, శ్రావణ్, కరుణాకర్ ఉన్నారు.

ధర్మసాగర్ కాలేజీలో బతుకమ్మ సంబురాలు

ధర్మసాగర్, అక్టోబర్ 18: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం బతుకమ్మ సంబురాలు జరిగాయి. ప్రముఖ సామాజిక కార్యశీలి ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత ముఖ్యఅతిథిగా సంబురాల్లో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత విద్య, ఉపాధి పాలన రంగాల్లో మరింత దూసుకెళ్లాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ గుమ్మం ముందు విరిసిన సింగిడి బతుకమ్మ అని, ప్రకృతికి కృతజ్ఞత తెలియజేసే ఏకైక పండుగ బతుకమ్మ అని వివరించారు. కాగా, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత రూ.50వేల విలువైన బట్టలను విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ అధికారి జ్యోతి, అధ్యాపకులు మంజుల, కనుకయ్య, కరుణాకర్, బాబురావు, రాములు, సదానందం, వెంకట్, ప్రభాకర్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 18: ఎల్కతుర్తి మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీపీ మేకల స్వప్న చెప్పారు. బుధవారం జరగాల్సిన సభకు సమయం గడిచినప్పటికీ సరిపడా సభ్యులు హాజరు కాలేదు. దీంతో సమావేశాన్ని వాయిదా వేశారు.

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

జాతీయ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మనోజ్ లంక

మనోజ్‌లంకకు జ్ఞాపికను అందిస్తున్న ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి

హసన్‌పర్తి, అక్టోబర్ 18 : స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి దేశ ఆర్థిక పురోగాభివృద్ధికి సహకరించాలని జాతీయ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మనోజ్ లంక కోరారు. అనంతసాగర్‌లోని సుమతీరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఖాదీ మహోత్సవ్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.రాజశ్రీరెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనోజ్ లంక హాజరై మాట్లాడారు. ఖాదీ మహోత్సవ్ ఆవశ్యకతను, కేవీఐసీ ద్వారా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ, ఖాదీ తరహా పరిశ్రమలకు అందించే పథకాలు, రాయితీలపై విద్యార్థులకు వివరించారు. రాజశ్రీరెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించే పరిశ్రమలను నెలకొల్పి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కేవీఐసీ స్టేట్ నోడల్ ఆఫీసర్ సంజీవ్‌రావు, జిల్లా నోడల్ అధికారి రాజేశ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కుమారస్వామి, కళాశాల ఏవో వేణుగోపాలస్వామి, కార్యక్రమ కోఆర్డినేటర్ మూల రాము పాల్గొన్నారు.

'కేసీఆర్‌ను మూడో సారి సీఎం చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న అనిల్‌కుమార్

కాశీబుగ్గ, అక్టోబర్ 18 : వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌ను మూడో సారి అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను మూడో సారి సీఎం చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్ను అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం 3వ డివిజన్‌లోని పైడిపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పండుగ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి అనిల్ హాజరై మాట్లాడుతూ అరూరి రమేశ్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులను కలువాలని కోరారు. డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఇట్యాల హరికృష్ణ, మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి, జన్ను రాజయ్య, సల్దాన్, జన్ను స్వామిదాస్, కుమార్‌యాదవ్, జన్ను సారంగపాణి పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం

మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్

భీమదేవరపల్లి, అక్టోబర్ 18 : ముదిరాజ్ మండల కమిటీ అధ్యక్షుడిగా దొంతరబోయిన శ్రీ కాంత్ ఎన్నికయ్యారు. బుధవారం మండలంలోని ముల్కనూరులో ముదిరాజ్ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వేల్పుల రవిందర్, యామ రాము, యాటపోలు శ్రీనివాస్, అయిలవేని సాంబయ్య, ఉపాధ్యక్షులుగా ఇట్టబోయిన తిరుపతి, గంగిరెడ్డి రాజమౌళి, అయిలబోయిన భిక్షపతి, నాయిని పెద్దరాజమౌళి, కొత్తపల్లి సమ్మయ్య, కోశాధికారిగా ఇట్టబోయిన నాగరాజు, కార్యదర్శి బోనగిరి రాంబాబు, సహాయకార్యదర్శులుగా పోడేటి భిక్షపతి, సంగెం రమేశ్, నీలం కుమార్, సోషల్ మీడియా ఇంఛార్జీగా కూన భిక్షపతి, సుంచు రాంబాబు ఎన్నికయ్యారు.

పల్లె ప్రకృతి వనాలు పరిశీలించిన ఎంపీడీవో

కమలాపూర్, అక్టోబర్ 18: మండలంలోని కానిపర్తి, శంభునిపల్లి,దేశరాజ్‌పల్లి గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను ఎంపీడీవో బాబు బుధవారం పరిశీలించారు. ఎండల తీవ్రత ఉండటంతో మొక్కలకు నీరందించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లను తొలగించాలని సూచించారు. విధులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఎంపీవో విమల, ఏపీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శులున్నారు.

కానిపర్తిలో పల్లె ప్రకృతి వనంను పరిశీలిస్తున్న ఎంపీడీవో బాబు